# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 327 | బుధవారం 31 జూలై 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## తెలంగాణ గవర్నర్‌గా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్

తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 5.03 గంటలకు ఆయన గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 ను ంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా - మిగతా3లో

## కేరళకు తమిళనాడు ఆపన్న హస్తం..

- రూ.5 కోట్ల సాయం, రెస్క్యూ టీమ్‌లు
- సహాయక చర్యల కోసం సీఎం సహాయక నిధి నుంచి రూ.5 కోట్ల రూపాయలను కేరళకు అందించనున్నట్లు ప్రకటన
- తమిళనాడు ప్రభుత్వం నుంచి వీలైనంత సహాయాన్ని అందించగలమని హామీ





# రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం


- రైతు రుణమాఫీ రెండో విడత నిధులు విడుదల
- వేదికపై 17 మంది రైతులకు సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ
- తెలంగాణ రైతులందరి ఇళ్లల్లో పండుగరోజు
- రైతు రుణమాఫీ చేయడంతో తమ జన్మ ధన్యమైంది



హైదరాబాద్

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ రెండో విడత నిధులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు రుణమాఫీ కోసం.. రూ. 6,191 కోట్ల నిధులు విడుదల చేశారు. రెండో విడతలో భాగంగా అసెంబ్లీలో సీఎం ప్రారంభించారు. వేదికపై 17 మంది రైతులకు సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇవాళ తెలంగాణ రైతులందరి ఇళ్లల్లో పండుగరోజని, రైతు రుణమాఫీ చేయడంతో తమ జన్మ ధన్యమైందని అన్నారాయన. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రూ. లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రుణమాఫీ చేసి తీరుతామని చెప్పా మని.. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ - మిగతా3లో

## ధరణిపై విచారణ ఎందుకు జరగడం లేదు



- ధరణి అక్రమాలపై బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ కాపాడుతోందా?: ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- భూములలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ కోరాలని సూచన
- ధరణి సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అభిప్రాయ సేకరణ చేశారని వెల్లడి



## ఇదిగో... తెలంగాణకు నిధులిచ్చాం!

- లోక్ సభలో నిర్మలా సీతారామన్
- కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలకు పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కులు కేటాయించినట్లు వెల్లడి
- తెలంగాణ, మహారాష్ట్రలలో డబ్లింగ్ పనులకు నిధులు ఇచ్చామన్న కేంద్రమంత్రి
- ఏ రాష్ట్రానికీ ప్రత్యేకంగా ప్రయోజనం చేకూర్చలేదని స్పష్టీకరణ
- తమ నినాదం ఇండియా ఫస్ట్ అని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా వివిధ రాష్ట్రాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా - మిగతా3లో



## అవును మేం చక్రవ్యూహం నిర్మించాం

- రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కౌంటర్
- తమది ప్రజలకు హానిచేసే చక్రవ్యూహం కాదు
- కాంగ్రెస్ పార్టీ అవినీతి, కుంభకోణాలను కట్టడిచేసే చక్రవ్యూహం
- తాము అవినీతిని ఏ మాత్రం సహించబోం
- అధికారంలో ఉన్నప్పుడు లేని కులగణన ప్రస్తావన ఇప్పుడు ఎందుకు




# రేవంత్‌కు రివర్స్ షాక్!

- వారంతా మళ్లీ బీఆర్ఎస్‌లోకి?
- బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు
- బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా ఇప్పుడు మళ్లీ సొంతగూటి వైపు చూస్తున్నారట
- ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు.
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం



హైదరాబాద్

తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తు న్నాయి. సహజంగానే విపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి ఎమ్మెల్యేలు, ఎంపీలు జంప్ అవుతుంటారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నుంచి ఇప్పటి వరకూ అలాగే జరిగింది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. అవును.. బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా ఇప్పుడు మళ్లీ సొంతగూటి వైపు చూస్తున్నారట. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. ఇప్పుడు మనసు మార్చుకుని సొంత పార్టీలోకి వచ్చేశారు. - మిగతా3లో



## వయనాడ్‌ను ఆదుకోండి

- తరచు ప్రకృతి వైపరీత్యాలకు అతలాకుతలమయ్యే ప్రాంతాల పరిరక్షణకు కార్యాచరణ పథకాన్ని తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉంది
- కొండచరియలు విరిగిపడటంతో వయనాడ్ అతలాకుతలమైంది
- 45 మందికి పైగా ప్రాణాలు కోల్పాయారు.
- కేంద్రాన్ని కోరిన రాహుల్ గాంధీ

# ఎవరు ఎక్కడికి పోరు

- ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లట్లేదు..
- అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమే
- పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారు
- తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారు.
- పొంగులేటి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని.. అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎక్కడికి పోరని తేల్చిచెప్పారు. మంగళవారం నాడు అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారని అన్నారు. తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారని చెప్పారు. తమ దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఎవరు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి - మిగతా3లో


# ఇప్పటికీ 12 మంది విద్యార్థుల ఆచూకీ తెలియడం లేదు



**న్యూఢిల్లీ:** ఓల్డ్ రాజేంద్ర నగర్‌లోని ఐఏఎస్ కోటింగ్ సెంటర్‌లోని సెల్లార్‌ను వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థుల మృతి చెందిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన నేపథ్యంలో లోక్‌సభ ఎంపీ పప్పు యాదవ్ మంగళవారంనాడు కీలక వ్యాఖ్య చేశారు. కోచింగ్ సెంటర్‌లోని 10 నుంచి 12 మంది విద్యార్థుల జాడ ఇప్పటికీ తెలియకుండా ఉందని అన్నారు. "కోచింగ్ సెంటర్‌లో మృతి చెందిన విద్యార్థులు ముగ్గురు మాత్రమే కాదు. ఆరుగురు మిస్సింగ్ విద్యార్థుల లిస్ట్ కూడా ఉంది. అయితే కనీసం 10 నుంచి 12 మంది ఆచూకీ గల్లంతయినట్టు నేను అనుకుంటున్నాను. వాస్తవాలను దాచిపెట్టేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని యాదవ్ పేర్కొన్నారు.

దేశంలో కోచింగ్ సంస్థల విషయంలో ఎలాంటి దూరదృష్టి లేదని, ఎలాంటి గైడ్‌లైన్స్ లేవని పప్పు యాదవ్ అన్నారు. కోచింగ్ సంస్థలను నియంత్రించేందుకు ప్రభుత్వం చట్టం తేవాలని సూచించారు. విద్యార్థులకు ఎక్కడా భద్రత లేదని, వంచనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. కోటలో 900 మంది విద్యార్థులు ఆత్యహత్య చేసుకున్నారని, బీహార్ నుంచే అత్యధికంగా 60 శాతం విద్యార్థులు చదవుల కోసం బెంగళూరు, కోట, ఢిల్లీ వెళ్తున్నారని, యూపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే వారిలో ఎక్కువ మంది బీహార్ విద్యార్థులే ఉంటున్నారని చెప్పారు. బీహార్ ప్రజలు ఇతర రాష్ట్రాల్లో తమ పిల్లల చదువులకు రూ.40,000 కోట్లు ఖర్చుచేస్తున్నారని, ప్రభుత్వం మాత్రం వారి భద్రతపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కాగా, మరోవైపు యూపీఎస్సీ ఆశావహుల మరణంపై ఢిల్లీ ఓల్డ్ రాజేంద్రనగర్‌లో విద్యార్థులు నిరసనలు కొనసాగుతున్నారు. గత ఆదివారం భారీ వర్షాలతో కోచింగ్ సెంటర్‌లోని సెల్లార్‌లోకి వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఇతమిత్థంగా మృతుల సంఖ్య వెల్లడించాలని నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# వయనాడ్‌ను ఆదుకోండి



**న్యూఢిల్లీ:** కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి భారీగా ప్రాణనష్టం జరగడంతో కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని వయనాడ్ మాజీ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ప్రకృతి వైపరీత్యంలో బాధితులకు తక్షణ పరిహారం విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. లోక్‌సభలో మంగళవారం నాడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ, తరచు ప్రకృతి వైపరీత్యాలకు అతలాకుతలమయ్యే ప్రాంతాల పరిరక్షణకు కార్యాచరణ పథకాన్ని తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 'ఈరోజు ఉదయం కొండచరియలు విరిగిపడటంతో వయనాడ్ అతలాకుతలమైంది. 45 మందికి పైగా ప్రాణాలు కోల్పాయారు. ముండక్కై ప్రాంతంతో సంబంధాలు తెగిపోయాయి. భారీగా జరిగిన ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని ఇంకా అంచనా వేయాల్సి ఉంది" అని రాహుల్ తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో తాను మట్లాడినట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం సహాయక చర్యలు, మెడికల్ కేర్‌తో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించాలని, అవసరమైతే పరిహారం పెంచాలని కోరారు. కీలకమైన కమ్యూనికేషన్, రవాణా లైన్స్‌ను పునరుద్ధరించాలని, సాధ్యమైనంత త్వరగా ఉపశమనం కలిగించాలని, బాధిత కుటుంబాల పునరావాసానికి రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు.

దేశంలో కొండచరియలు విరిగిపడుతున్న ఘటనలపై రాహుల్ ఆందోళన వ్యక్తం చేస్తూ, వయనాడ్, వెస్ట్రన్ ఘాట్స్‌లోని పలు ప్రాంతాల్లో కొండచరియల ముప్పుపై పలు సార్లు తాను మాట్లాడానని, గత కొన్నేళ్లుగా దేశంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలు బాగా పెరిగాయని అన్నారు. ల్యాండ్‌స్లైడ్ ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ముప్పు నివారించే చర్యలు చేపట్టాలని, పర్యావారణపరంగా బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో తరచు జాతీయ విపత్తుల తీవ్రతను గుర్తించి వాటి నివారణకు తక్షణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**పెను విలయం..**

కాగా, వయనాడు జిల్లా మెప్పాడిలో రెండు చోట్ల కొండ చరియలు విరిగిపడి వరద ప్రవాహం ఏరులై పారుతోంది. ఒకవైపు సహాయక చర్యలు కొనసాగుతుండగా, మంగళవారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. కోజికోడ్, మలప్పురం, కాసర్ గఢ్ జిల్లాలతోపాటు వయనాడుకు రెడ్ అలర్ట్ జారీచేసింది. పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిసూర్, పలక్కాడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇష్యూ చేసింది. కొండచరియలు విరిగిపడటంతో వయనాడులో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఐదారు గ్రామాల్లో వరద నీరు పోటెత్తింది. ఇళ్లలోకి భారీగా వరద నీరు చేసింది. చాలా ఇళ్లు దెబ్బతిన్నాయి. మహా వృక్షాలు కూడా నెలకొరిగాయి.

# ఈ ప్రభుత్వానికి సిగ్గని మాత్రం అనిపించడం లేదు

**న్యూఢిల్లీ :** జార?ండ్‌లో రైలు ప్రమాదం కారణంగా ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతోపాటు 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై విపక్ష పార్టీలు కాస్తా ఘాటుగా స్పందించాయి. ఆ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ లక్ష్యంగా చేసుకుని ఆ యా పార్టీలోని కీలక నేతలు విమర్శనాస్త్రాలు సంధించారు.



**శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక...**

శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ.. రైలు ప్రమాదాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయన్నారు. అయితే ఈ ప్రమాదాలపై కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన మాత్రం అంతంత మాత్రంగానే ఉంటుందని పేర్కొన్నారు. ఇంకా చెప్పాలంటే.. మోదీ ప్రభుత్వానిది అవమానకరమైన ఉదాసీనతగా ఎంపీ ప్రియాంక పేర్కొన్నారు. ఇప్పటి వరకు చాలా రైలు ప్రమాదాలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ ప్రియాంక గుర్తు చేశారు. కానీ నేటికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లో మాత్రం జవాబుదారీతనం కనిపించడం లేదన్నారు. ఇలా తరచు రైలు ప్రమాదం చోటు చేసుకోవడం.. అలా నష్ట పరిహారం ప్రకటించడం.. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేయిస్తామని పేర్కొడనడం.. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లో మరో పీఆర్ రీల్ అప్ లోడ్ చేసుకుంటారంటూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వ్యవహార శైలిని ఎండగట్టారు. ఈ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. రీల్ మంత్రి అంటూ అభివర్ణించారు. రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసి పోతున్నాయని.. ఆ క్రమంలో ప్రయాణికులు మరుగుదొడ్లలో కూర్చుని ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఈ తరహా ఘటనలు జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి మాత్రం సిగ్గని పించడం లేదన్నారు. జార?ండ్‌లోని అధికార జార?ండ్ ముక్తి మోర్చ పార్టీ సైతం దాదాపుగా ఇదే తరహా ఆరోపణలు సంధించింది.

**ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ..**

ఇక సమాజవాదీ ఎంపీ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వ హయాంలో రికార్డు స్థాయిలో పేపర్ల లీకులు జరిగాయన్నారు. అలాగే అదే స్థాయిలో రైలు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఇన్ని ప్రమాదాలు జరిగినా.. ఇంత మంది ప్రాణాలు పోగోట్టుకొంటున్నా.. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రైలు ప్రమాదాల్లో.. రైల్వే భద్రతలో మాత్రం ఈ ప్రభుత్వం ట్రాక్ రికార్డు సృష్టించిందంటూ మోదీ ప్రభుత్వానికి సుతిమెత్తగా చురకలంటించారు.

**టీఎంసీ నేతలు..**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు సుస్మిత దేవ్, సాగరిక ఘోష్‌లు సైతం స్పందించారు. రైలు ప్రమాదాలపై జవాబుదారీతనంలో రైల్వే మంత్రిత్వ శాఖది శూన్యమన్నారు. అలాగే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ జవాబుదారీతనం సైతం శూన్యమని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ తరహా ప్రమాదం జరిగినా? కేంద్ర ప్రభుత్వం నుంచి మాత్రం సమాధానం అయితే ఉండదన్నారు. ఇంకా ఇటువంటి ఎన్ని రైలు ప్రమాదాలు జరిగితే.. కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోనని వారు సందేహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జవాబుదారీతనంతోపాటు బాధ్యతల నుంచి తప్పించుకోవడంతో.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై 'సుప్రీం' ఆగ్రహం.. రూ.2లక్షల జరిమానా!

సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం ప్రకారం రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి నిర్ణయం తీసుకోవడంపై జాప్యంపై మండిప డింది. తక్షణం బకాయిలు చెల్లించాలని ఆర్మీని ఆదేశించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోనందుకు కేంద్రాన్ని మందలించడంతో పాటు రూ.2లక్షల జరిమానా విధించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. పదవీ విరమణ చేసిన అధికారుల పెన్షన్ చెల్లింపులో కేంద్రం విఫలమైందన్న సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14 వరకు సమస్యను పరిష్కరించాలని కేంద్రానికి గడువు ఇచ్చింది. లేకపోతే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందంటూ కేంద్రానికి హెచ్చరికలు చేసింది. పెన్షన్ చెల్లింపులో ఇంకా ఎన్నాళ్లు జాప్యం జరుగుతుందంటూ ప్రశ్నించింది. 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోందని.. ఇంకా నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలిస్తామని స్పష్టం చేసింది. రూ.2లక్షల మొత్తాన్ని ఆర్మీ సంక్షేమ నిధిలో జమచేస్తామని చెప్పింది. అయితే, కేంద్రం తరఫున విచారణకు హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టి వాదనలు వినిపించారు. తాను క్షమాపణలు మాత్రమే చెప్పగలమని.. తమకు మరో అవకాశం ఇవ్వాలన్నారు. మూడు నెలల పాటు అవకాశం ఇస్తే పెన్షన్ విషయంలో నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనాన్ని కోరారు.






ఇందులో సమస్యలున్నాయని.. వాటిని పరిశీలించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని.. మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మొదట గడువు ఇచ్చేందుకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు తెలిపింది. కేసు విచారణను ఈ ఏడాది నవంబర్ 25 నాటికి వాయిదా వేసింది.

## కేరళకు తమిళనాడు ఆపన్న హస్తం..



**చెన్నై:** కేరళ లోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి విలయం సంభవించి అనేక మంది సజీవసమాధి కావడం, పదుల సంఖ్యలో గాయపడటంపై తమిళనాడు సర్కార్ కేరళకు ఆపన్న హస్తం అందించింది. అగ్నిమాపక, సహాయక సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది, ఎస్‌డీఆర్‌ఎఫ్‌తో కూడిన మూడు టీమ్‌లను కేరళకు పంపాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. రెస్క్యూ పనుల పర్యవేక్షణ కోసం ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు జి.సమీరన్, జానీ టామ్ వర్ఘేసేలను తక్షణం కేరళ బయలుదేరి వెళ్లాల్సిందిగా ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆదేశించారు. సహాయక చర్యల కోసం సీఎం సహాయక నిధి నుంచి రూ.5 కోట్ల రూపాయలను కేరళకు అందించనున్నట్టు కూడా స్టాలిన్ ప్రకటించారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో స్టాలిన్ ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం నుంచి వీలైనంత సహాయాన్ని అందించగలమని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఇద్దరు ఐఏఎస్ అధికారులను వయనాడ్ వెళ్లాల్సిందిగా సీఎం ఆదేశించినట్టు సీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 20 మంది అగ్నిమాపక సిబ్బంది, 20 మందితో కూడిన ఎస్‌డీఆర్‌ఎఫ్ టీమ్, పది మంది డాక్టర్లు, నర్సులు, సపోర్ట్ స్టాఫ్‌ను తక్షణమే కేరళ వెళ్లాల్సిందింగా సీఎం ఆదేశించినట్టు తెలిపింది.

## బయోలాజికల్ వ్యాక్సిన్‌కు ప్రీ క్వాలిఫికేషన్ హెూదా




హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బయోలాజికల్-ఈ లిమిటెడ్ నోవెల్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ టైప్ 2 కి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రీ-క్వాలిఫికేషన్ ఇచ్చింది. ఈ విషయాన్ని కంపెనీ మంగళవారం వెల్లడించింది. నోటి ద్వారా వేసే వ్యాక్సిన్ పోలియో వైరస్ వ్యాప్తిని ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని కంపెనీ పేర్కొంది. పోలియోపై పోరాటంలో కీలకమైందని.. వ్యాక్సిన్ పోలియో వైరస్ టైప్-2 వ్యాప్తి ముప్పును విజయవంతంగా ఎదుర్కొంటుందని తెలిపింది. వ్యాక్సిన్ మెరుగైన జన్యు స్థిరత్వాన్ని కలిగి ఉందని.. సబిన్ పోలియో వైరస్ టైప్-2 వ్యాక్సిన్‌తో పోలిస్తే కొత్తగా వ్యాప్తి చెందే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చెప్పింది. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల స్పందిస్తూ పోలియో నిర్మూలనకు ప్రపంచవ్యాప్త ప్రయత్నంలో భాగమైనందుకు తాము సంతోషిస్తున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రీ క్వాలిఫికేషన్.. పోలియో నిర్మూలనలో తమ ప్రయత్నంలో కీలకమైన మైలురాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీటీ బయోఫార్మాకు, గేట్స్ ఫౌండేషన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై పోలియో వినాశకరమైన ప్రభావాలతో ఏ ఒక్క పిల్లవాడు ప్రభావితం కాదని హామీ ఇస్తున్నామన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది పిల్లలు, కుటుంబాలకు ఆశాదీపంగా మారుతుందని.. పోలియో వ్యాప్తి చెందుతున్న ప్రాంతాల్లో బిలియన్ డోసుల వ్యాక్సిన్‌ను అందించడం ద్వారా పోలియో రహిత ప్రపంచం కలను సాకారం చేయడంలో చాలా కీలమన్నారు. ఇండోనేషియాలోని పీటీ బయోఫార్మా సహకారంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రీ క్వాలిఫికేషన్ పొందిన తయారీదారుగా నిలిచింది. పీటీ బయోఫార్మా నుంచి పీటీబీ సాంకేతికను పొందగా.. 500 మిలియన్ల కంటే ఎక్కువ మోతాదులను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నది. వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసేందుకు కంపెనీకి భారత డ్రగ్ నియంత్రణ సంస్థల నుంచి ఆమోదం సైతం పొందింది.

## అవును మేం చక్రవ్యూహం నిర్మించాం



బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు హాని తలపెట్టేలా చక్రవ్యూహాన్ని నిర్మించిందని, ఆ చక్రవ్యూహాన్ని తాము ఛేదిస్తామని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కౌంటర్ ఇచ్చారు. అవును రాహుల్‌గాంధీ చెప్పినట్లుగానే తాము చక్రవ్యూహం నిర్మించామని ఆయన అన్నారు. అయితే రాహుల్ ఆరోపించినట్లుగా తమది ప్రజలకు హానిచేసే చక్రవ్యూహం కాదని, కాంగ్రెస్ పార్టీ అవినీతి, కుంభకోణాలను కట్టడిచేసే చక్రవ్యూహమని చెప్పారు. తాము అవినీతిని ఏ మాత్రం సహించబోమని మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. రాహుల్‌గాంధీ, ఆయన తల్లి సోనియాగాంధీ 10 ఏళ్లు రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాన్ని నడిపించారని, అప్పుడు కులగణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు లేని కులగణన ప్రస్తావన ఇప్పుడు ఎందుకని, ఇదంతా ఒక డ్రామా అని జోషి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లుగా చేసిన అవినీతిని, కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికి రాహుల్ గాంధీ డ్రామాలు ఆడుతున్నారని కేంద్ర మంత్రి ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చలో భాగం గా రాహుల్‌గాంధీ సోమవారం లోక్‌సభలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. అంబానీ, అదానీ లాంటి పెట్టుబడిదారులను.. ఈడీ, సీబీఐ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను.. అధికార పీఠం కూలకుండా ఉండేందుకు అవసరమైన మిత్రపక్ష రాజకీయ పార్టీలను.. ప్రజాస్వామ్య విరుద్ధంగా మచ్చిక చేసుకుని కేంద్రం చక్ర వ్యూహం నిర్మించిందని ఆరోపించారు. ఆ చక్రవ్యూహాన్ని తాము ఛేదించి తీరుతామని సభలో శపథం చేశారు.

## 2025-26 నాటికి ద్రవ్య లోటు కట్టడి

2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్‌లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతు న్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్‌లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు. కొవిడ్ అనంతరం మన ఎకానమీ వేగంగా ఎదుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతు ప్రయోజనాలే తమ ప్రభుత్వ విధానమని, రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోకూడదని ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ. లక్ష రుణమాఫీ వడ్డీ కట్టేందుకే సరిపోయిందన్నారు. వాణిజ్య, వ్యవసాయ బ్యాంకుల నుంచి కూడా వివరాలు సేకరించామని సీఎం తెలిపారు. దేశ భద్రత, ఆహార భద్రతకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇచ్చిందని, రైతుల కష్టాలు గుర్తించే నెహ్రూ ఆనాడు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**రైతు రుణమాఫీ వివరాలు**

మొదటి విడతలో రూ. 11,34,412 రైతులకు రూ. 6034.96 కోట్లు

రెండవ విడతలో రూ. 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు

మూడో విడతలో రూ. 17,75,235 మంది రైతులకు రూ.12,224.98 కోట్లు

మొదటి రెండు విడతల్లో కలిపి అత్యధిక రైతు రుణాలు ఉన్న జాబితాలో.. మొదటి స్థానంలో నల్లగొండ జిల్లా, చివరి



స్థానంలో హైదరాబాద్ జిల్లా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు దశల్లో రుణమాఫీ ద్వారా 35,49,870 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. మూడు దశల్లో రెండు లక్షల లోపు రుణం ఉన్న రైతుల ఖాతాల్లో.. మొత్తం రూ.24,449,95 కోట్లు జమ చేయనున్నట్లు సీఎం పేర్కొన్నారు.

**హామీ నిలబెట్టుకున్నాం: మంత్రి తుమ్మల..**

రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రూ.లక్షన్నర అప్పు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తున్నామని, ఒకే పంటకాలంలో రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామన్నారు. ఆగస్టులో రూ.2 లక్షల లోపు అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని, పంటల బీమా ద్వారా రైతులకు అండగా ఉంటామని మంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే రైతుభరోసా విధివిధానాలు ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో కంటే భిన్నంగా రైతుభరోసా విధివిధానాలు ఉంటాయని, ఆయిల్‌పామ్ పంట వేయాలని రైతులను కోరుతున్నామని, ఐదేళ్లలో 5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ వేయాలని కోరుతున్నామని మంత్రి తుమ్మల తెలిపారు.

**రైతు మేలు కోసం ఎన్నో చర్యలు.. డిప్యూటీ సీఎం..**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రెండో విడత రుణమాఫీ లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. రైతు మేలు కోసం తమ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని, రైతు రుణమాఫీపై శరవేగంగా నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. రెండో విడతలో 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,190 కోట్లు జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# రేవంత్‌కు రివర్స్ షాక్..!

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఆయన.. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళుతున్నట్లు ప్రకటించారు.

అయితే, కృష్ణమోహన్ ఘర్‌వాపసీతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలగా.. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు పార్టీని వీడి వెళ్లిన మిగతా ఎమ్మెల్యేలను సైతం తిరిగి రప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవాళ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావ్ కలిశారు. అనంతరం కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఇవాళో రేపో ఆయన కూడా బీఆర్ఎస్‌లోకి పునరాగమనం చేస్తారని గట్టి ప్రచారమే నడుస్తోంది.

**మిగిలిన ఎమ్మెల్యేలు సైతం..**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో మాత్రమే గెలుపొంది.. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఆ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు వరుసగా బీఆర్ఎస్‌ను వీడటం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దాదాపు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరే కాదు.. ఇంకో పది మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని, బీఆర్ఎస్‌కు విపక్ష హోదా ఉండదని కాంగ్రెస్ నేతలు గట్టి ప్రకటనలే చేశారు. ఆషాఢమాం అయిపోయిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని హస్తం పార్టీ నేతలు జోరుగా ప్రచారం చేశారు. ఆ ప్రకటనల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే, ఇక్కడే చిన్న ట్విస్ట్ చోటు చేసుకుంది. ఓవైపు చేరికలుంటాయని భావించిన






కాంగ్రెస్‌కు.. ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి రూపంలో రివర్స్ షాక్ తగిలింది. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్ కావాలి అంటూ రిటర్న్ అయ్యారు. ఈయనొక్కరే కాదు.. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మరికొందరు ఎమ్మెల్యేలు సైతం తిరిగి సొంత గూటికి చేరుతారని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ పునరాగమనం దాదాపు ఫిక్స్ అవగా.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కూడా తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతారని గులాబీ పార్టీ అగ్రనేతలు చెబుతున్నారు.

**వారు వస్తారా? వీరు వెళ్లకుండా ఉంటారా?**

తెలంగాణలో ప్రస్తుతానికైతే ఎమ్మెల్యేల ఫార్వర్డ్, రివర్స్ జంపింగ్ గేమ్స్ నడుస్తున్నాయి. కాంగ్రెస్ నేతలైతే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యిందని చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ మాత్రం ఘర్ వాపసీ కార్యక్రమం చేపట్టింది. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వాళ్లు తిరిగి వస్తారని, వారితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం తమ పార్టీలోకి వస్తారని గులాబీ పార్టీ పెద్దలు ప్రకటిస్తున్నారు. మరి రానున్న రోజుల్లో ఘర్ వాపసీ ఊపందుకుంటుందా? లేక కాంగ్రెస్ చెప్పినట్లు ఉన్నోళ్లను సైతం లాగేసుకుంటుందా? అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# కేటీఆర్ కే పూర్తి బాధ్యతలు

**హైదరాబాద్ :** తిపక్షనేత హోదాలో మొదటి సారి అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. మళ్లీ ఫాంహౌస్‌కి వెళ్లిపోయారు. దాంతో అధికారంలో ఉన్నంత కాలం యువరాజులా చెలాయించిన కేటీఆర్‌పై పాపం పెద్ద భారమే పడినట్టు కనిపిస్తుంది. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలకు సమాధానం చెప్పుకోవాలి. అటు అధికారపక్షం నేతల విమర్శలకు వివరణలు ఇచ్చుకోవాలి. మరోవైపు పదేళ్లు మిత్రత్వం కొనసాగించిన ఎంఐఎం కూడా ఇప్పుడు బీఆర్ఎస్‌పై విరుచుకుపడుతోంది. ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యేలు కారు దిగిపోతుండటంతో సతమతమవుతున్న కేటీఆర్.. ఈ ముప్పేట దాడితో ఒంటరి అయిపోతున్నారు.తెలంగాణలో కాళేశ్వరం కేంద్రంగా డైలాగ్ వార్ కంటిన్యూ అవుతుంది. ఇరు పార్టీల మధ్య వాటర్ వార్ హైవోల్టేజ్‌కి చేరుకుంది. బీఆర్ఎస్ చలో మేడిగడ్డతో కాళేశ్వరం పంచాయితీ కాక రేపుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మేడిగడ్డ నుంచి రోజుకు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు నీటి ఎత్తిపోతలను ప్రారంభించాలన్నారు. ఆగస్టు 2 వరకు గడువిస్తున్నామని, స్పందించకుంటే కేసీఆర్ నాయకత్వంలో 50 వేల మంది రైతులతో కలిసి మోటార్లను ప్రారంభిస్తామని హెచ్చరించారు కేటీఆర్. కుంగుబాటు వెనుక కాంగ్రెస్ కుట్ర ఉందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. రాబోయే రోజుల్లో మేడిగడ్డకు కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉందని కామెంట్ చేశారాయన.తమ ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరం ఎత్తిపోతల ఘోర తప్పిదమని.. ఏ సీఎం కూడా ఇలా చేసి ఉండరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరంపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి ప్రాజెక్టును తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని చెప్పారు.ఇక మరో సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అయితే బీఆర్ఎస్‌ను కూరలో కరివేపాకులా తీసి పారేస్తున్నారు. మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది



బీఆర్ఎస్‌నేనని.. కేటీఆర్ ఆరోపించినట్లు కుట్రలు చేస్తే డ్యామ్ లోపలికి ఎలా కుంగుతుందని ప్రశ్నించారు. అయినా పోటీ చేసిన సగం సీట్లలో డిపాజిట్లు రాని ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని తీసిపారేశారు. కాళేశ్వరం పేరుతో రెండు లక్షల కోట్ల రూపాయలు గంగపాలు చేశారని ఆ డబ్బులతో వేలాది ఇందిరమ్మ ఇండ్లు కట్టేవాళ్లం అని పేర్కొన్నారు.ఆధారాలతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోలేక బీఆర్ఎస్ సతమతమవుతుంది. ఇప్పుడు ఎంఐఎం కూడా వారికి తోడైంది. బీఆర్ఎస్ హయంలో పాతబస్తీ అభివృద్ధికి నోచుకోలేదని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ విమర్శించారు. వాళ్ల దృష్టి మొత్తం గచ్చిబౌలి వైపే ఉందని మండిపడ్డారు. ఓల్డ్ సిటీలో దుర్భర పరిస్థితులు ఉన్నా పట్టించుకున్న నాదుడే గత పదేళ్లలో లేదని. కేటీఆర్‌ను అడిగితే ఇదిగో అదిగో అని కాలం వెళ్లదీశారనిఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ మాటలు అద్భుతంగా చెప్పేవారు కానీ.. పనులు మాత్రం శూన్యమని సెటైర్లు విసిరారు.కాంగ్రెస్ నేతలకే కేటీఆర్ పళ్లబిగువున సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. పవర్‌లో ఉన్నప్పుడు పాతబస్తీపై బోల్డు ప్రేమ ఒలకపోసిన ఆయన ఇప్పుడు అక్బర్ ఆరోపణలకు ఏం సమాధానం చెప్తారో చూడాలి. మొత్తానికి బీఆర్ఎస్ ఒంటరి అయిపోయిటన్లే కనిపిస్తోందిప్పుడు.

## ఎవరు ఎక్కడికి పోరు

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్ కావాలనే లీక్‌లు ఇస్తుంది: ఆది శ్రీనివాస్**



హైదరాబాద్: ఎమ్మెల్యేలు ఎవరు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం నాడు అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌కు అక్కడి స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ కావాలనే లీక్‌లు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన అందరూ ఎమ్మెల్యేలు పార్టీలోనే ఉంటారని.. బీఆర్ఎస్ నుంచి ఇంకా ఎమ్మెల్యేలు వస్తారని ఆది శ్రీనివాస్ తేల్చిచెప్పారు.

నేను కచ్చితంగా మంత్రిని అవుతా: ఎమ్మెల్యే రంగారెడ్డి

తాను కచ్చితంగా మంత్రిని అవుతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ శాకు మంత్రి అవుతాననేది మాత్రం చెప్పలేనని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేను తానని గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి రాకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మంగళవారం నాడు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్ర జనాభాలో 40శాతం జనాభా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించినట్లేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.

## ఇదిగో... తెలంగాణకు నిధులిచ్చాం!

-మొదటిపేజీ తరువాయి

సీతారామన్ లోక్ సభలో స్పందించారు. తెలంగాణ సహా ఏ రాష్ట్రానికి ఏం ఇచ్చామో వివరించారు. దక్షిణాది రాష్ట్రాలకు కేటాయింపులు జరపలేదనడాన్ని ఖండించారు.

కేటాయింపులు జరిపాం

కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలకు పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కులు కేటాయించామని వెల్లడించారు. గ్రీన్ ఫీల్డ్ పార్కులకు రూ.500 కోట్లు కేటాయించామని, బ్రౌన్ ఫీల్డ్ పార్కులకు రూ.200 కోట్లు కేటాయించామన్నారు. బెంగాల్, ఝార?ండ్, బీహార్ రాష్ట్రాలకు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులు ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర రైల్వే డబ్లింగ్ పనులకు నిధులు కేటాయించామన్నారు. ఏపీ, తెలంగాణలో మోటుమర్రి-విష్ణుపురం సెక్షన్లలో రైల్వే డబ్లింగ్ పనులకు, మడికేర్, మేడ్చల్, మహబూబ్ నగర్, డోన్ మార్గంలో డబ్లింగ్ పనులకు, భద్రాచలం, డోర్నకల్ సెక్షన్లలో రైల్వే పనులకు మొత్తం రూ.12,334 కోట్ల నిధులు ఇచ్చామన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో రూ.1900 కోట్లతో బ్క్ డ్రగ్ పార్కులు ప్రకటించినట్లు చెప్పారు. కేరళ, బెంగాల్ తదితర రాష్ట్రాలకు కూడా నిధులు కేటాయించామన్నారు. తాము ఏ రాష్ట్రానికి ప్రత్యేకంగా ప్రయోజనం చేకూర్చలేదని పేర్కొన్నారు. తమ నినాదం ఇండియా ఫస్ట్ అన్నారు. కమ్యూనిస్ట్ రాష్ట్రం కేరళకు కూడా నిధులు ఇచ్చామన్నారు.ఎన్డీయేకు వరుసగా మూడోసారి అధికారం ఇచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. మోదీపై ప్రజలు మూడోసారి విశ్వాసం ఉంచారన్నారు. స్థిరత్వం, ప్రజాశ్రేయస్సు విధానాలను తీసుకున్నామన్నారు. వికసిత్ భారత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ధ్యేయమన్నారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికస్ స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు.

**యూపీఏ ఆ రాష్ట్రాలను విస్మరించింది**

2009-10 బడ్జెట్‌లో బీహార్, యూపీకి నాటి యూపీఏ ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీహార్, ఏపీపై ఆరోపణలు చేస్తున్నవారు దీనికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. 2009-10 బడ్జెట్‌లో 26 రాష్ట్రాల ప్రస్తావన నాటి బడ్జెట్‌లో లేదని విమర్శించారు. 2010-11 బడ్జెట్‌లో 11 రాష్ట్రాలను, 2011-12లో 15 రాష్ట్రాలను, 2012-13లో 16 రాష్ట్రాలను, 2013-14లో 10 రాష్ట్రాలను విస్మరించారన్నారు. నాడు విస్మరించిన వారే ఈరోజు తమను విమర్శించడం విడ్డూరమన్నారు. బడ్జెట్ కేటాయింపులపై కేంద్రమంత్రులు రాష్ట్రాల ప్రజలకు వివరిస్తున్నారన్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న జిష్ణుదేవ్ వర్మ..

-మొదటిపేజీ తరువాయి

పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

## ధరణిపై విచారణ ఎందుకు జరగడం లేదు

ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలకు సంబంధించి బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతోందా? అని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. భూములలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం కోరాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అభిప్రాయ సేకరణ చేసినట్లు చెప్పారు. ధరణిపై విచారణ ఎందుకు జరగడం లేదో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చిందని, వాటిని అమలు చేయకుంటే ప్రజలు క్షమించరని హెచ్చరించారు

## ఆర్టీసీకి మరో 1325 బస్సులు....

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థకు పెరుగుతున్న ప్రయాణికుల తాకిడి నేపథ్యంలో మరిన్ని బస్సు సర్వీసులను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత కొన్నాళ్లుగా ప్రభుత్వ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం తరువాత కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు ప్రయాణాలు సాగించడం, అదే సమయంలో పురుషులు, విద్యార్థులు, ఇతరులు సాగించే ప్రయాణాలకు అనుగుణంగా బస్సులు సరిపోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో బస్సుల్లో పెరిగిన రద్దీను తట్టుకునేందుకు అనుగుణంగా టీజీఎస్‌ఆర్టిసి కొత్త బస్ సర్వీసులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. కొత్త బస్సులు కావాలన్న టీజీఎస్‌ఆర్టీసీ అభ్యర్థన మేరకు జూన్ నాటికి 1325 కొత్త బస్సులను దశలవారీగా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే వీటిలో ఇప్పటి వరకు ఆర్టీసీకి చేరిన బస్సుల సంఖ్య అతి స్వల్పం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మరోసారి టీజీఎస్‌ఆర్టిసి నూతన బస్ సర్వీసులు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తి మేరకు కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం నూతన బస్సు సర్వీసులను అందించేందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని అందించాలని కోరిన 1325 బస్సుల్లో 712 పల్లె వెలుగులు, 400 ఎక్స్ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి, రాజధాని బస్సులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటిలో ఇప్పటికే కొన్ని బస్సులు అందుబాటులోకి రాగా, మిగిలిన బస్సులు కొద్ది రోజుల్లోనే టీజీఎస్‌ఆర్టీసీ చేతికి అందం ఉన్నట్లు చెబుతున్నారు. వీటిలో కొన్ని బస్సులను మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకానికి వినియోగించనున్నారు. గత కొద్ది నెలలుగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సంఖ్య గణనీయంగా పెరిగినట్లు టీజీఎస్‌ఆర్టిసి అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణాలు సాగిస్తున్నారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండడం ప్రయాణికులు సంఖ్య అధికంగా ఉండడంతో చాలామంది ప్రమాదకర స్థాయిలో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ తరహా ప్రయాణాలు ప్రమాదకరంగా పరిణమించే అవకాశం ఉన్న నేపథ్యంలో వీటికి చెక్ చెప్పేందుకు అధికారులు సిద్ధపడుతున్నారు.

# ఘనంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**– రిమ్స్ హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ చేసిన టీజీవిపి నాయకులు**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** తెలంగాణ విద్యార్థి పరిషత్ 12 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని కెసిబీ గార్డెన్ ముందర రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా టీజీవిపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉద్యమాలలో పురుడోసుకొని విద్యార్థి ఉద్యమాలే ద్యేయంగా ముందుకు వెళ్తున్న సంస్థ తెలంగాణ విద్యార్థి పరిషత్ అని తెలిపారు. ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా నిలుస్తుంది అన్నారు. విద్యార్థుల పక్షాన పోరాడుతూ విద్యార్థులకు కావలసిన రావలసిన అన్ని రకాల మౌలిక వస్తువుల కల్పన కోసం ప్రభుత్వాలతో పోరాటం చేస్తూ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఎల్లవేళలా విద్యార్థుల సంక్షేమ ధ్యేయంగా టీజీవిపి పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గడ్డల ప్రవీణ్ కుమార్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్ బాబు, ఉమ్మడి జిల్లా లంబాడా ఐక్యవేదిక జాదవ్ మహేందర్ లు మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్ లో వస్తువులు కల్పనకై విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ పై టీజీవీపీ ఎల్లవేళలా పోరాటం చేస్తుందని విద్యార్థులకు అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు పారదర్శకంగా న్యాయం చేస్తున్న సంస్థ ఏదైనా ఉందంటే అది టీజీవీపీ అని కొనియాడారు. అనంతరం టీజీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రిమ్స్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో పట్టణ కన్వీనర్ ఆడే ప్రవీణ్, బోథ్ నియోజకవర్గ కో కన్వీనర్ సతీష్, శివ, కార్యకర్తలు గణేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్'లో ప్రారంభమైన దుర్గమ్మ జాతర

– కట్ట మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న నీలం మధు ముదిరాజ్

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆషాడ మాసంలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న దుర్గమ్మ ఉత్సవాలు చిట్కుల్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాల్లో మొదటిరోజు కట్ట మైసమ్మ దేవాలయంలో భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.మొదటి రోజైన మంగళవారం కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం దుర్గమ్మ దేవాలయానికి చివరి రోజు గురువారం పోచమ్మ దేవాలయంలో భక్తులు బోనాలు సమర్పించనున్నారు. బుధవారం సాయంత్రం ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో పలహారం బండి వేడుకలను నిర్వహించేందుకు నీలం మధు అభిమానులు సన్నాహకాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు

**ప్రతి కుటుంబం ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు**

**సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి :** లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు , రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెండు విడుదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 42 వేల 965 మంది రైతులకు 271 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 29 వేల 725 రైతులలో దాదాపు 85% మేర రుణాలు రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు తమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 13 వేలకు పైగా రైతులకు 122 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రుణమా ఫీ పథకం పై రైతులు ఫిర్యాదు లను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతులకు రెండో విడత రుణమాఫీ నిధులు విడుదల..

**హైదరాబాద్ :** తెలంగాణలో రైతులకు రేవంత్ సర్కార్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది.రైతు రుణమాఫీ రెండోవిడత విడుదల చేసింది. రెండు విడత రుణ మాఫీలో భాగంగా లక్షన్నరలోపు ఉన్న వారికి రుణమాఫీ చేసింది. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఈ రుణమాఫీని విడుదల చేశారు.జిల్లాల వారీగా రుణమాఫీ పొందిన వారి వివరాలు చూస్తే..నల్లగొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు జమ చేసింది సర్కార్.నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు,సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు విడుదల చేసింది.సిద్ధిపేట జిల్లాలో 27వేల 875 రైతులకు 277 కోట్లు,సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు కేటాయించింది.ఖమ్మం జిల్లాలో 33వేల 942 రైతులకు 262 కోట్లు,రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు,

## అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్న బ్రహ్మశ్రీ చాగంటి వికారాబాద్

**వికారాబాద్ :** అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని ఈరోజు ఉదయం ప్రముఖ పురాణ ప్రవక్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో చాగంటి కి స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించనైనది. స్వామి స్థల పురాణం , ఆలయ విశిష్ట గురించి అర్చకులు వివరించారు. ఇంత మహత్యం గల ఆలయ దర్శన భాగ్యం కలగడం చాలా సంతోషంగా ఉందని చాగంటి తెలిపారు.ఇంతటి ఆలయ చరిత్ర గురించి తన పురాణ.. ప్రవచనాల ద్వారా అనంతగిరి ఆలయం గురించి భక్తులకు వివరిస్తానని చాగంటి తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త . పద్మనాభం, చాగంటి కి స్వామి వారి శేషవస్త్రం,స్వామి వారి చిత్రపటం ద్వారా సన్మానించారు.

## కరెంట్ షాక్'తో బాలుడు మృతి



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండలంలోని గురుజ గ్రామంలో మంగళవారం కరంట్ షాక్ ఓ బాలుడు మృతి చెందినట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. ఎస్సై తెలిసిన వివరాల ప్రకారం.. గురుజ గ్రామానికి చెందిన జాదవ్ కార్తీక్(17) తన బావతో కలిసి వ్యవసాయ పొలానికి వెళ్ళాడు. అక్కడ ఉన్న ఇనుప కంచెను పట్టుకోవడంతో ఒకేసారి కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయాడు. అది గ్రహించిన మృతుడి బావ హుటాహుటిన కుటుంబ సభ్యులతో కలిసి చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని పీర్ల పండుగకు ఆహ్వానించిన నిర్వాహకులు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** గుమ్మడిదల మండల కేంద్రంలో ఆగస్టు 3వ తేదీ నుండి నిర్వహించనున్న పీర్ల పండుగకు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పీర్ల పండుగకు హాజర అవ్వాలని కోరారు. గోవర్ధన్ రెడ్డి జాతరకు తన వంతు విరాళాన్ని అందజేస్తానని తెలిపినట్లు నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు సూర్యనారాయణ, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకుల ధర్నా



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శివాజీ పాటిల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మంగళవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని, బీసీ రిజర్వేషన్ పూర్తయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జై శ్రీ, జిల్లా రాష్ట్ర పదాధికారులు జిల్లా ప్రధాన కార్యదర్శులు వివిధ ముత్యాల జిల్లా అధ్యక్షులు అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండలం ఉట్ల గ్రామానికి చెందిన చెరువు కాలువలు, కుంటలు కబ్జా కావడంతో మత్స్యకారులు ఆందోళన చేస్తూ ఇరిగేషన్ అధికారులకు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. చెరువులు, కాలువలు, కుంటలు కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, విరబోయిన సాయి కుమార్, బుషిగారి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి ఆర్థిక సాయం అందించిన కాటా శ్రీనివాస్ గౌడ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఊట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సాయిలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాటా శ్రీనివాస్ గౌడ్ మేడ్చల్ హాస్పటల్ కి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాల సభ్యులను ఓదార్చి భరోసానించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలబడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం తాజా మాజా ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఉట్ల మాజీ ఉపసర్పంచ్ జింకల రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com